## ః సుందరకాండ పఠనం – శ్రీరాముని చరితమును – లవకుశ – 07.12.2020 ః

**01.** పల్లవి : శ్రీరాముని చరితమునూ తెలిపెదమమ్మా ।
ఘన శీలవతీ సీత కథ వినుడోయమ్మా ॥ ॥ శ్రీరాముని ॥

**02.** చరణం : చెలువు మీర పంచవటీ సీమలో ।
తమ కొలువు సేయ సౌమిత్రి ప్రేమతో ।
తన కొలువుతీరె రాఘవుడు భామతో ॥ ॥ శ్రీరాముని ॥

**03.** చరణం : రాముగనీ ప్రేమగొనే రావణు చెల్లీ ।
ముక్కు చెవులు గోసె సౌమిత్రి రోసిల్లీ ।

రావణుడా మాటవినీ పంతము పూనీ ।
మైథిలినీ కొనిపోయె మాయలు పన్నీ ॥ ॥ శ్రీరాముని ॥

**04.** చరణం : రఘుపతినీ రవిసుతునీ కలిపెను హనుమా ।
నృపు జేసెను సుగ్రీవుని రామవచన మహిమ ।

ప్రతి ఉపకృతి చేయుమనీ పలికెను సఖులా ।
హనుమంతుడు లంకజేరి వెదకెను నలుదేసలా ॥ ॥ శ్రీరాముని ॥

**05.** చరణం : ఆ ... నాథా ... రఘునాథా ... పాహి ... పాహి ।
పాహియని అశోకవనిని శోకించే సీతా ।
దరికిజని ముద్రికనిడి తెలిపె విభుని వార్త ।

ఆ జనని శిరోమణి అందుకొనె పావనీ ।
లంక కాల్చి రామునికడ కేగెను రివ్వు రివ్వుమనీ ॥ ॥ శ్రీరాముని ॥

**06.** చరణం : దశరథసూనుడు లంకను దాటి దశకంఠు తలలు కోసీ ।
అతని తమ్ముని రాజును జేసి సీతను తెమ్మని పలికె ।

చేరవచ్చు యిల్లాలిని చూసి శీలపరీక్షను కోరె రఘుపతి ।
అయోనిజ పైనే అనుమానమా ।

ధర్మమూర్తి రామచంద్రుని ఇల్లాలికా ~~ఈ~~ పరీక్షా ॥
పతి యానతి తలదాలిచి అగ్ని దూకె సీతా ।

హుతవాహుడు చల్లబడి శ్లాఘించెను మాత ।
సురలు పొగడ ధరణిజతో పురికితరలె రఘునేత ॥ ॥ శ్రీరాముని ॥

శ్లోకము : శ్రీ రాఘవమ్ దాశరథాత్మజ మప్రమేయమ్ ।
సీతపతిమ్ రఘుకులాన్వయ రత్నదీపమ్ ।

ఆజానుబాహుమ్ అరవింద దళాయతాక్షమ్ ।
రామమ్ నిశాచర వినాశకరం నమామి ॥

- - -